

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు


సోమవారం | 21 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 16


# గులాబీ పండుగ

- ఈనెల 27న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గులాబి పార్టీ
- స్వయంగా జన సమీకరణను పర్యవేక్షిస్తున్న కేసీఆర్
- నియోజకవర్గాల వారీగా లక్ష్యాలు
- పార్టీ కేడర్ లో జోష్ నింపేలా ఏర్పాట్లు
- కేసీఆర్ ప్రసంగంపై అందరి దృష్టి

సూర్య బ్యూరో ఉమ్మ డి వరంగల్, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్, బీఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న వరంగల్ లో భారీ బహిరంగ సభ నిర్వహణకు నేతలు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఆవిర్భావ దినోత్సవ సభ ను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మ కంగా తీసుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సెంటిమెంట్ జిల్లాలైన ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు సరిహద్దులో ఉన్న ఎల్కతుర్తి లో 25 సంవత్సరాల గులాబి పండుగను జరుపుకోవడానికి సిద్దమైంది. పార్టీ ఆవిర్భా వ రజతోత్సవాలను ఏడాది పాటు ఘనంగా తెలంగాణ సమాజం గర్వించేలా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈనెల 27న నిర్వహించే రజతోత్సవ సభ పనులు చకచకా సాగుతున్నాయి. పార్టీ అధినేత కేసీఆర్ సూచనలతో సభ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ఉమ్మడి జిల్లా నేతలు ఎప్పటికప్పుడు

మిగతా 2లో..





పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే

## ఆరోగ్య వంతంగా ఉంటాం

ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్

8 లో





## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

2 లో

## సమన్వయంతోముందుకెళ్లాలి

-ఇష్టానుసారంగావ్యవహరించొద్దు

-ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు

8 లో



## ప్రజా సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు ఎమ్మెల్సీ మధుసూదనాచారి

2 లో



అవినీతి ఆరోపణలపై తరిగొప్పుల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన సీపీ

5లో..



## కోటగుళ్ళ లో సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి పూజలు



గణపురం రూరల్ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం సీనియర్ సివిల్ జడ్జి క్యాస జయరాం రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జ్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## నేడు భూభారతిపై అవగాహన సదస్సు

శాయంపేట, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ సూర్య : భూ భారతి అవగాహన సదస్సు నేటి మధ్యానం 2 గం.లకు రైతు వేదిక శాయంపేట నందు జరుగుతుందని తహసీల్దార్ కల్వల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి గోపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య హాజరవుతారని తెలిపారు. కావున భూభారతి అవగాహన సదస్సులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని భూ భారతి కొత్త చట్టం గురించి వేదిక పైన అధికార్లు పూర్తి గా వివరించి చెప్పడం జరుగుతుందని తెలిపారు. రైతులు కూడా వారి సందేహాలు అడగటానికి ఈ వేదిక ద్వారా అడగ వచ్చని, మండలం లోని రైతులు అధిక సంఖ్యలో రావాలని తహసిల్దార్ సత్యనారాయణ కోరారు.

## వధూవరులకు ఝాన్సీ రెడ్డి ఆశీర్వాదం



రాయపర్తి, ఏప్రిల్ 20(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మూనావత్ శంకర్-వాలి దంపతుల కుమారుడు మునవత్ రాజేష్ నాయక్-రేణుక ల వివాహ వేడుకలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ పండుగ

మొదటి పేజీ తరువాయి..

సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. సభ ను విజయవంతం చేసి కేడర్ , ప్రజల్లో తమ పట్ల సానుకూల వాతావరణం ఏర్పడేలా చేసుకోవా లని గులాబి నేతలు భావిస్తున్నారు. మరో వైపు అధినేత కేసీఆర్ ఇచ్చే ప్రసంగం సైతం ప్రజల్లో, పార్టీ కేడర్ లో మరింత జోష్ పెంచుతుందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

### పర్యవేక్షిస్తున్న కేసీఆర్...

ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేసుందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలో దిగారు. ప్రతి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్య ర్థులను పిలిచి ఆయ న సలహాలు, సూచనలు ఇస్తున్నట్లు పార్టీ నేతలు పేర్కొంటున్నారు. బహిరంగ సభ నిర్వహించే లక్ష్యం, స భకు ప్రజలు వచ్చేందుకు సిద్దంగా ఉన్నారని , వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రవాణకు ఉపయోగపడే ప్రతి వావానాన్ని బుక్ చేసుకోవాలన్నారు. పార్టీ ఆవిర్భావం సందర్భంగా 27 ఉదయం ప్రతి గ్రామంలోనూ పార్టీ జెండాను ఆవిష్కరిం చాలని తెలిపారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ స్థలికి 500 మీటర్ల దూరం పార్కింగ్ స్థలాలను చదును చేశారు . ఎల్కతుర్తి మండల కేంద్రం నుంచి చింతలపల్లి గ్రామానికి వె ళ్లే దారిలో 169 ఎకరాలను సభ నిర్వహణ కు కేటాయించారు. సభా స్థలంతో పాటు వాహనాల పార్కింగ్ స్థలాలను కలుపుకొని 300 వైర్ లెస్ ఎల్ఈడి స్కీమ్ లను ఏర్పాటు చేయనున్నారు. 400 కిలో వాట్స్ సామర్థ్యం గల జనరేటర్ల ను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 50 వేలకు పైగా వాహనాలు సభకు రానున్నట్లు బీఆర్ఎస్ నేతలు పేర్కొంటున్నారు. వాహనాల పార్కింగ్ స్థలాల వద్ద సైతం ఎల్ఈడి స్కీన్ లతో పాటు విద్యుత్ లైట్ల ను ఏర్పాటు చేస్తున్నట్లు వారు వివరించారు.

### నేతలకు టార్గెట్ ఫిక్స్...

బహిరంగ సభ కు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 ని యోజకవర్గాల నుంచి అత్యధిక జన సమీకరణ చేయాలని ఇప్పటికే ఆయా జిల్లా నేతలకు కేసీఆర్ టార్గెట్ ఫిక్స్ చేశారు. ఆ తరువాత ఉమ్మడి వరంగల్ జిల్లా చుట్టూ ఉన్న నియోజకవర్గాల నుంచి ఎక్కువ మంది జనం వచ్చేలా లక్ష్యాలను నిర్దేశించారు. సిద్దిపేట, గజ్వేల్, ఆలేరు, తుంగతుర్తి, భువనగిరి, పాలేరు, ఖమ్మం, ఇల్లందు , హుజురాబాద్ , హుస్నాబాద్, మంథని, చొప్పదండి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ల నుండి 15 నుంచి 20 వేల వరకు జన సమీకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటితో పాటు మిగిలిన నియోజకవర్గాల నుంచి వేలాది మంది తో జన సమీకరణ చేయ నున్నారు. ఎండాకాలమైనా జన సమీకరణ విషయంలో ఎక్కడా తేదా రావొద్దని, రిస్క్ ఎక్కువ అయినా జన సమీకరణ చేయాలని కేసీఆర్ నేతలకు సూచించనట్లు సమాచారం.

### నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం...

ఎన్నో త్యాగాలతో తెలంగాణ ను సాధించుకున్నాం. పదేళ్ల పాటు ఎంతో అప్రమత్తతతో స్వ రాష్ట్రంలో పాలనను దేశానికే ఆదర్శంగా నిలుపుకొన్నాం. అంతటి గొప్ప ప్రగతి సాధించిన తెలంగాణ సమాజం ఇప్పుడు కష్టాల్లో ఉంది. ఇలాంటి సందర్భంలో నిర్వహించుకుంటున్న రజతోత్సవాలు కేవలం పార్టీకే పరిమితం కావొద్దు. యావత్ తెలంగాణ సమాజానికి ఇందులో భాగస్వామ్యం ఉంది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మొదటి నుంచి కాపాడుకుంటూ వస్తున్న భారాస ఈ సమాజానికి రక్షణ కవచం. ఈ విషయం గత 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ద్వారా మరోసారి స్పష్టమైంది. తెలంగాణ సమాజంలో రాష్ట్ర ప్రభుత్వం పట్ల నెలకొన్న అసంతృప్తి, అనిశ్చితే నిదర్శనం. కాంగ్రెస్ ఆశ పెట్టిన గ్యారంటీలను , వాగ్ధానాలను నమ్మిన ప్రజలు నేడు రాష్ట్ర ప్రభుత్వ నిజ స్వరూపా న్ని తెలుసుకున్నారు. ఇక ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారాస కు బ్రహ్మ రథం పట్టేందుకు సిద్దంగా ఉన్నారు అని నేతలకు పార్టీ అధినేత కేసీఆర్ దిశా నిర్దేశం చేసినట్ల పార్టీ వర్గాలు పేర్కొన్నా యి. ఇక బహిరంగ సభలో గులాబి అధినేత కేసీఆర్ చేసే ప్రసంగం పై ఆసక్తి నెలకొన్నది.

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బిజేపి ప్రభుత్వాల వైఫల్యాల పై ఆయన ఫైర్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఆయా పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన హామిలు , అమలు తీరుపై ఆయన ప్రసంగం సాగనున్నట్లు సమాచారం.

## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



వరంగల్ టౌన్, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పుప్పాలగుట్ట మరియు 29వ డివిజన్ లోని రామన్నపేటలో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం భోజన వితరణ కార్యక్రమంలో భాగంగా పలువురికి స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా పాస్టర్లు క్రైస్తవుల పవిత్ర మత గ్రంథమైన బైబిల్ ను మంత్రికి బహూకరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగం ప్రవచించిన లౌకికవాద స్ఫూర్తితో సర్వమానవ సమానత్వం అనే భావనను అంతఃకరణ శుద్ధితో అమలు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దళిత క్రిస్టియన్లకు ఎంతో ఊరటనిస్తున్నాయని మంత్రి తెలిపారు.



## ప్రజా సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

### ఎమ్మెల్సీ మధుసూదనాచారి

ఎల్కతుర్తి (భీమదేవరపల్లి), ఏప్రిల్ 20 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజా సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎమ్మెల్సీ మధుసూదనాచారి ధ్వజమెత్తారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27న జరగబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను ఆదివారం ఆయన సమీక్షించారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న, మాజీ ఎమ్మెల్యే లు గండ్ర వెంకటరమణారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి సభా వేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మధుసూదనాచారి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే రోల్ మోడల్ గా నిలబెట్టిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. 14 సంవత్సరాల పోరాటంలో రాష్ట్రాన్ని సాధించుకొని, 10 సంవత్సరాల పాలనలో అభివృద్ధి అంటే తెలంగాణ రాష్ట్రం అని చెప్పుకునే విధంగా కేసీఆర్ పాలనను అందించారన్నారు. 15 మాసాల్లోనే కాంగ్రెస్ పార్టీ వల్లమాలిన మాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతుందన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు కాంగ్రెస్ ప్రభుత్వం భిన్నంగా వ్యవహరించి పర్సంటేజీల ప్రభుత్వంగా పేరుగాంచిందన్నారు. బి ఆర్ ఎస్ రజతోత్సవ వేళ కాంగ్రెస్ దాష్టీకం వల్ల తెలంగాణలో ఎటువంటి దుస్థితి కొనసాగుతుందో తెలుసుకోవడం కోసం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ, ప్రతి ఇంటి నుండి ఈ భారీ బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో స్టేషన్ ఘనపూర్ ఆర్డిఓ ప్రత్యేక పూజలు

### రూ 5 వేలతో దాన బస్తాల వితరణ



గణపురం,రూరల్ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఆర్డిఓ ధరంసోతు వెంకన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వర, గణపేశ్వర స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. పూజ కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డిఓ వెంకన్నను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. మొదటిసారి ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆర్డిఓ వెంకన్న కోట గుళ్ళు గోశాల గోమాతలకు రూ.5 వేల తో దాన బస్తాలను అందజేశారు. కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాలు అందజేసిన ఆర్డిఓ వెంకన్నకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## రైతు కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ

### 40 వేలు ఆర్థిక సహాయం చేసిన కాకుల మర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట, ఏప్రిల్ 20, సూర్య(మేజర్ న్యూస్):ఇటీవల పంట నష్టం వాటిల్లిందని మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన మండలంలోని మొట్లాగూడెం గ్రామానికి చెందిన యాలం నర్సింహారావు కుటుంబ సభ్యులను ఆదివారం బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పంపించిన 40 వేల రూపాయలను మృతుని కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీ నారాయణ పి ఏ సి ఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్, మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, గాదె శ్రీనివాస్ చారి , నర్సింహసాగర్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పార్టీ నాయకులు కోరేం నర్సింహులు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, అల్లె జనార్దన్, నాలి సూర్యనారాయణ, అఫ్జల్ పాషా, యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల ఆన్లైన్ జాబితాలో నా పేరు నమోదు చేయాలి

### పదేళ్లుగా సపాయి కార్మికునిగా పనిచేస్తున్నా..!

### ఆందోళనలో బాధిత కుటుంబం



మల్హర్, ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య : పదేళ్లుగా మండలంలోని నాచారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సపాయి కార్మికునిగా పని చేస్తున్న అధికారులు ప్రపోజల్ కోసం నా పేరును పంపలేదని దొగ్గేల సౌజన్య-సంపత్ అనే నిరుపేద దళిత కుటుంబం ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల జనాభా ప్రతిపాదన చొప్పున ప్రతి గ్రామపంచాయతీ నుంచి జీపీ కార్మికుల జాబితాను ఆన్లైన్ ప్రపోజల్ కు పంపాలనే ఆదేశాలతో మండల, గ్రామ అధికారులు నాచారం జీపీలో మొత్తం 5గురు సపాయి కార్మికులు ఉండగా నలుగురు పేర్లు పంపి నా పేరు పంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాను 2015 నుంచి 2021 వరకు పని చేయగా కిడ్నీ అనారోగ్యంతో తన భార్య 2021 నుంచి ప్రస్తుతం జీపీలో పని చేస్తున్నట్లుగా తెలిపారు. తనకు న్యాయం చేయాలని మండల, జిల్లా పంచాయతీ అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడంతో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు విన్నవిస్తే ప్రపోజల్ కు పంపాలని సంబంధించిన అధికారులను ఆదేశించిన పట్టించుకోవడం లేదని బాధిత కుటుంబం కన్నీరుమున్నీరవుతున్నారు.

# వంచనగిరిలో జైభీమ్,జైబాపు,జై సంవిధాన్

### ప్రజాస్వామ్య పరిరక్షణకే పాదయాత్ర

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



గీసుగొండ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాస్వామ్యాన్ని రక్షించు కునేందుకు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్గాంధీ 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' నినాదానికి పిలుపునిచ్చారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు వంచనగిరి గ్రామంలో జైభీమ్ జైబాపు జైసంవిధాన్ పాదయాత్రను ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలసి పాదయాత్ర నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కోలాట నృత్యాలతో,ఆటపాటలతో పాదయాత్ర నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత 70 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తే నేడు బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోదీ ఆధ్వర్యంలో తిరోగమనంలో పయనిస్తు రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టు రాష్ట్రంలో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు.బీసీ కుల గణన,ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదించిందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలు హరిస్తుందని విమర్శించారు.ప్రతీ గడపకు వెళ్లి జైభీమ్ జైబాపు జై సంవిధాన్ కార్యక్రమం గురించి వివరిస్తామన్నారు. కార్యక్రమంలో జైభీమ్ జైబాపు జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర కోఆర్డినేటర్ కూచన రవళి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆదర్శం మనోజ్ రెడ్డి...

### గ్రూప్ 1కు ఎంపికైన ఏనుగు మనోజ్ రెడ్డి ఘనంగా సన్మానం



గోవిందరావుపేట, ఏప్రిల్ 20 (మేజర్ న్యూస్ సూర్య): విద్యార్థులకు మనోజ్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తారని పసర ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్ అన్నారు. ఏనుగు మనోజ్ రెడ్డి గ్రూప్ పనుకు ఎంపిక కావడంతో పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుల బృందం ఆయనను, మనోజ్ రెడ్డి తల్లిదండ్రులు రవీందర్ రెడ్డి, వాసవిలను పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్ ఆద్వర్యంలో పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు వి.శ్రీనివాస్, ఉపాధ్యాయబృందం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్ మాట్లాడుతూ పస్రా గ్రామంలో నేరుగా గ్రూప్ 1 ఉద్యోగాన్ని సాధించిన ఎకైక వ్యక్తి మనోజ్ రెడ్డి అని, పట్టుదలతో ఓర్పు తో కష్టపడి చదివి ఉన్నతమైన ఉద్యోగం సంపాదించడం, పసర గ్రామ ప్రజలకు గర్వకారణం, విద్యార్థులకు ఆదర్శమని అభినందించారు.

# కమ్యూనిటీ మీడియేటర్లు నిష్పక్షపాతంగా ఉండాలి

## రాష్ట్ర లీగల్ సెల్ సభ్య కార్యదర్శి పంచాక్షరి

## ముగిసిన మూడు రోజుల శిక్షణ తరగతులు

వరంగల్ లీగల్: ఏప్రిల్ 20 :మేజర్ న్యూస్ (సూర్య): కమ్యూనిటీ మీడియేటర్లు నిష్పక్షపాతంగా ఉండాలని రాష్ట్ర న్యాయ సేవా సంస్థ సభ్య కార్యదర్శి, న్యాయమూర్తి సిహెచ్ పంచాక్షరి అన్నారు. కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణ తరగతుల్లో చివరి రోజు ఆదివారం ఇక్కడి డిసిసిబి భవన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ముగింపు సమావేశంలో న్యాయ మూర్తి సిహెచ్ పంచాక్షరి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని వ్యక్తులు, సమూహాల మధ్య వైరుధ్యాలు, సంఘర్షణలను పరిష్కరించుకోవడంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు, ఇరుపక్షాల మధ్య వివాదాలలో పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారానికై నిష్పక్షపాతంగా తమ వంతు సహాయం చేయాలన్నారు. సంఘర్షణ ఆరంభ దశలోనే పరిష్కరించబడినట్లయితే డబ్బు, విలువైన సమయాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. కమ్యూనిటీ స్థాయిలో వాదనలు, వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వాన్ని ఎలా వినియోగించుకోవాలో శిక్షణ ద్వారా క్లుప్తంగా వివరించామని, వివాదాలను పరిష్కరించడంలో ఏదైనా సహాయం అవసరమైతే వారు నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను గాని, మండల న్యాయ సేవాధికార కమిటీని గాని సంప్రదించి సలహాలు, సూచనలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కమ్యూనిటీ మీడియేటర్లకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. సమాజంలో శాంతి, న్యాయం, సామరస్యం కోసం ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మరింత అవసరమని కమ్యూనిటీ మీడియేటర్లు తమ అభిప్రాయాలు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, సి.హెచ్.రమేష్ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, రిసోర్స్ పర్సన్స్ బాలకృష్ణ , సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.






# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హసన్పర్తి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని జయగిరి, అనంతసాగర్, ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదివారం పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సుమారుగా ఎంత ధాన్యం వస్తుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లను నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.





### మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల సందర్శన...

హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ పాఠశాలలో ఎంజేపి బ్యాక్లాగ్ సెట్ ఎంట్రన్స్ టెస్ట్ సెంటర్ ఏర్పాటు చేయగా పరీక్షా కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు నిల్వ చేసిన వంటగది, స్టోర్ రూమును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. కూరగాయలు, ఇతర పదార్థాలు నాణ్యతగా ఉండాలన్నారు. భోజన శాల వంటగది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.





# రైతులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నాలకు
### బోనస్ ఇస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం
### ధాన్యం కొనుగోలు కేంద్రాలను
### ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఐనవోలు, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ సూర్య: కల్లానికి వచ్చిన ప్రతీ గింజను జాగ్రత్తగా చూసుకునే బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామంలో ఐ.కే.పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో 35లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు.



అలాగే గర్నేపల్లి గ్రామంలో ఎఫ్.ఏ.సీ.ఎస్ నందనం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అంతకుముందు గర్నేపల్లి గ్రామంలో 70లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. 25లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో



ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. బీజేపీ, బీఆరఎస్ పార్టీలు అడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్నాయాని ఆరోపించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు సన్నాలకు బోనస్ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఒక అడుగు ముందుకు వేసి రైతు సంక్షేమనికి ప్రభుత్వం కృషి చేస్తుంటే అడ్డు పుల్లలు వేయకుండా సహకరించాలని హితవు పలికారు. వెంకటాపూర్ గ్రామంలో ఇప్పటికే 35లక్షలతో సిసి రోడ్లు పూర్తి చేసుకున్నామని, మరో 50లక్షల సిసి రోడ్లకు త్వరలోనే మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ నిధులతో మహిళా భవన నిర్మాణం చేసుకుందామని అలాగేఎస్సీ కాలనీ రోడ్డు, బోర్ వెల్ ను వీలైనంత తొందరలో ఏర్పాటు చేస్తానని తెలిపారు. గర్నేపల్లి గ్రామానికి సంబందించి 70 లక్షలతో దాదాపు అన్ని సిసి రోడ్లు పూర్తి చేసుకున్నామని మరో 30లక్షలు కావాలని అడుగుతున్నారు వాటిని కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కట్టా మనోజ్ రెడ్డి, జఫర్ గడ్ పీఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





### నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ టౌన్ ,ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లాలో జరిగిన పలు వివాహ వేడుకలలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులకు నూతన వస్త్రాలను బహుకరించి నిండు మనసుతో వారిని ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమానికి వచ్చిన అతిథులు మంత్రి సురేఖ తో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. మంత్రి కొండా సురేఖ ఎంతో ఓపికతో వాళ్లందరితో సెల్ఫీలు దిగి వారిని సంతోషపెట్టారు.

### అవినీతి ఆరోపణలపై తరిగొప్పుల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన సీపీ

తరిగొప్పుల ,ఏప్రిల్ 20 ,మేజర్ న్యూస్ సూర్య: తరిగొప్పుల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జి. బాలాజీ, కానిస్టేబుల్ ఎన్. రాజు ఓ కేసు విషయంలో నిందితుడికి సహకారం అందించేందుకు గాను నిందితుడి నుండి డబ్బులు డిమాండ్ చేసినట్లుగా వచ్చిన ఆరోపణలపై పోలీస్ అధికారి చేపట్టిన విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో సదరు హెడ్ కానిస్టేబుల్ జి. బాలాజీ, కానిస్టేబుల్ ఎన్. రాజులను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం ఉత్తర్వులు జారిచేశారు.

# ఒకే చోట ఆరుతరాల అపూర్వ కలయిక



### సయింపు వంశీయుల ఆత్మీయ సమ్మేళనం
### మధుర జ్ఞాపకాలను పంచుకున్న సయింపు వంశీయులు

గీసుగొండ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని అనంతారానికి చెందిన సయింపు కుటుంబానికి చెందిన ఆరుతరాల రక్త సంబంధీకులు ఇటీవల ఒక ప్రత్యేక సందర్భాన్ని పురస్కరిం చుకుని ఒకేచోట కలుసుకున్నారు.చదువు, ఉద్యోగ అవసరాల కారణంగా వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ ఈ కుటుంబసభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని,ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా వంశ పరంపర, స్మృతుల మధుర క్షణాలు, భవిష్యత్ తరాలపట్ల కృతజ్ఞత భావం వ్యక్తమయ్యాయి. ఆత్మీయత,బంధుత్వం విలువ తెలిపింది.


## బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా బోయిని రాజేశం తండ్రి పేరు రంగయ్య ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన రాజేశం 12 ఏప్రిల్ 2025 రోజున ములుగు నుండి చల్వాయి గ్రామానికి బస్సులో వస్తుండగా బస్సులో బట్టలతోపాటు భువనగిరి యాదగిరిగుట్ట పరిసర ప్రాంతంలో కొనుగోలు చేసిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 9701/2017 ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు మర్చిపోవడం జరిగింది. ఇందుకు సంబంధించి పస్రా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఎవరికైనా దొరికిన యెడల రాజేశం గారిని సంప్రదించగలరు. mobile no 8333858711. ఈ కొనుగో లుకు సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలు ఎవరికి దొరికినా అవి చెల్లవు.

# బాధిత కుటుంబాలను పరమర్శించి నివాళులు అర్పించిన నర్సంపేట ఎమ్మెల్యే



## యాకుబ్ షావలి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

పర్వతగిరి (ఏప్రిల్ 20 )సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై తొలిసారి పర్వతగిరి మండలం అన్నారం యాకుబ్ షావలి దర్శనానికి వచ్చిన సందర్భంగా రేపల్లె రంగనాథ్ ని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ శాలువాతో సత్కరించి, దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ పటిష్టతకు తమ వంతు ప్రయత్నం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపా ధ్యక్షులు బొక్కల ప్రమోద్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ భూక్య విజేందర్, అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు గొడుగు రమేష్, అఖిల్, పృధ్వి, చీకటి రాజేష్, అఖిల్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట ఏప్రిల్ 20,మేజర్ న్యూస్ (సూర్య): చెన్నారావుపేట మండలం జల్లి, గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తొగరు చెన్నారెడ్డి తల్లి విజయమ్మ సంవత్సరీకం కార్యక్రమానికి హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల మరణించిన పింగిలి ఆష్వంత్ రెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అనంతరం తిమ్మారాయనపాడు గ్రామానికి చెందిన దాసరి బాల జోజి దిన కార్యక్రమా నికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు





పెండెం రామనంద్ పాల్వాయి శ్రీనివాస్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీలు కేతిడి వీరారెడ్డి బాధవత్ విజేందర్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు బాలు నాయక్ తొగరు వెంకట్ రెడ్డి తొగరు మల్లారెడ్డి తొగరు దేవేందర్ రెడ్డి తోగరు నరేందర్ రెడ్డి తొగరు రవీందర్ రెడ్డి తొగరు బుచ్చిరెడ్డి కేతిడి యాకూబ్ రెడ్డి కేతిడి మల్లారెడ్డి కేతిడి అశోక్ రెడ్డి కేతిడి కమలాకర్ రెడ్డి కేతిడి జైపాల్ రెడ్డి పింగిలి రజనీకర్ రెడ్డి అంబాల రవి బిట్ల శ్రీను జక్క వెంకన్న బోడ కిషన్ బోడ మోతిలాల్ బోడ విజేందర్ చెవ్వ వెంకన్న బోడ వీరభద్రు కొంకాల బాబు జరుపుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

పర్వతగిరి ( ఏప్రిల్ 20) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని జై భీమ్, జై బాబు, జై సవిధాన్ పాదయాత్ర కార్యక్రమాన్ని ఐదు గ్రామాల్లో చేపట్టిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ భారత దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా భారతీయులు పాదయాత్ర ద్వారా దేశాన్ని, రాష్ట్రాన్ని చుట్టుముట్టి జోడో యాత్ర ద్వారా అంబేద్కర్ రాసిన రాజ్యాగాన్ని బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం ద్వారా వారికి రావలసిన రాజకీయ ఆర్థిక ఉద్యోగ ఎన్నో వసతులు ఈ రాజ్యాంగంలో పొందుపరిచిన మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. కేంద్రంలో పాలిస్తున్న బిజెపి అంబేద్కర్ ని కించపరిచే విధంగా పార్లమెంటులో మాట్లాడటం చాలా బాధాకరమని




అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ఈరోజు పేద,ధనిక వర్గాలు అనేక రంగాల్లో ఈరోజు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,వర్గాలు ఈరోజు చట్టసభల్లో ఉన్నారంటే భారత రాజ్యాంగం వలెనని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. రాజ్యాంగాన్ని ప్రజలకు అణగారిన వర్గాలకు ఈ రాజ్యాంగం ద్వారా ఈరోజు




పార్లమెంట్లో గానీ, అసెంబ్లీలో గాని, జిల్లా పరిషత్,మండల పరిషత్తు, గ్రామపంచాయతీ, వార్డు స్థాయిలో ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాలు చట్టసభల లో ఉన్నారంటే అది కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అని శ్రీనివాస్ నాయక్ అన్నారు.మా నాయకుడు శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు అంబేద్కర్ వారిదిగా అంబేద్కర్ ఆశయాలను కొనసాగి దిశగా మా నాయకుడు పనిచేస్తున్నాడని అంబేద్కర్ రాజ్యాంగం అంటే మా నాయకుడు అది పవిత్రం గా భావిస్తాడని తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో కార్మిక కర్షకులు అనేక వర్గాలకు అండగా ఉండే ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రజల వద్దకు తీసుకెళ్లడమే లక్ష్యమని తెలిపారు. ఈరోజు తూర్పు తండ, గుగులో తండ, ఏనుగల్లు, మల్యా తండ, మూడెత్తుల తండ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి అధ్యక్షతన జరిగిన ఈ పాదయాత్రను వాడవాడకు తీసుకెళ్లి మూడు రంగుల జెండాతో ర్యాలీ నిర్వహించి ఒక పండగ వాతావరణం లాగా ఈ కార్యక్రమం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు దేవేందర్రావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుని మీద ఉందని దేవేందర్ రావు తెలిపారు. ఆనాడు బిఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ లాంటి మేధావులు ఈ భారత




దేశంలో బడుగు బలహీన వర్గాలు ఆనందంగా ఉండటం కోసం ఆ మహానుభావులు ఎంతో శ్రమ పడ్డారని దేవేందర్ రావు తెలిపారు.మండల కోఆర్డినేటర్ సంతోష్ మాట్లాడుతూ పర్వతగిరి మండలంలోని పెద్ద ఎత్తున జరుగుతున్న జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ఎత్తున ప్రతి గ్రామం ప్రతి వార్డు ప్రతి తండ లో ప్రతి హరిజన గూడల్లో ఈ కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని సంతోష్ తెలిపారు. అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే, రేవంత్ రెడ్డి,గారి ఆశ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ సైనికులు నడుం బిగించి ఈ కార్యక్రమం చేయాలని సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ తిరుపతి, బానోతు చందు, తౌర్రి కుమార్, భూక్య శ్రీనివాస్,మూడు యాకూబ్,ఆ గ్రామాల ముఖ్య నాయకులు మహిళా అధ్యక్షురాలు సువార్త, సంగం మండల కోఆర్డినేటర్ మాసాని యాకూబ్, తౌర్రి పద్మ,గడ్డం జనార్ధన్,ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్, సీనియర్ నాయకులు రతన్ రావు,మాజీ ఎంపీటీసీలు బి భాస్కర్, బానోతు రవి, మైనారిటీ సెల్ నాయకులు మహ్మద్ అలీ,మద్రాసింగ్,రమేష్, వీరన్న,రాము,స్వామి, మాజీ సర్పంచులు మోతిలాల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు యువజన కాంగ్రెస్ సభ్యులు కొమ్ము రమేష్, సాయికృష్ణ, ఉడుతల కృష్ణ,మూడు సురేందర్, రాజు యాదవ్, బోట్ల వెంకన్న, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు కుటుంబ సభ్యులు మహిళా కాంగ్రెస్ ఎస్సీ,ఎస్టీసెల్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# వెల్లంపల్లి వంకాయ కుంట చెరువును వదలని మట్టి దొంగలు

### అధికార పార్టీ అండతో మా చెరువులో మట్టి తీస్తే ఊరుకోం

### ఆగ్రహంతో అడ్డుకున్న గ్రామస్తులు

పరకాల రూరల్ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య: ఒక బడా కాంట్రాక్టర్ అధికార పార్టీ అండదండలతో ఫోర్ లైన్ రోడ్ మరమ్మత్తు పనులకు పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలోని వంకాయ కుంట చెరువు లో మట్టి తీసి అవసర నిమిత్తం వాడుకోవడానికి గత నాలుగు రోజుల క్రితం వంకాయ కుంట చెరువు వద్దకు పెద్ద ఎత్తున లారీలతో జెసిబి తో వచ్చిన వాహనాలను గ్రామస్తులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తూ అడ్డుకోవడం జరిగింది. వెంటనే వాహనాలు తిరుగు ప్రయాణం కావడం జరిగింది. మళ్లీ ఆదివారం అధికారులకు సెలవు కావడంతో ఇదే అదునుగా చూసుకున్న బడా కాంట్రాక్టర్ అధికార పార్టీ బడా బాబుల అండదండలతో వంకాయ కుంట చెరువులో పెద్ద





ఎత్తున లారీలు జెసిబి సహాయంతో మట్టి తీయడం ప్రారంభించారు గమనించిన గ్రామస్తులు పెద్ద ఎత్తున చెరువు వద్దకు చేరుకుని కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మా చెరువులో మట్టి తీస్తే ఊరుకునేదే లేదు అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా చెరువులో మట్టి తీయడానికి ఎన్ని అనుమతులు తీసుకున్న మా చెరువులో మట్టి తీసేదే లేదు మా చెరువులో మట్టి మా ఊరికి మా ఊరు అభివృద్ధికి మా గ్రామంలో నూతన ఇంటి నిర్మాణాలకు మాత్రమే వాడుకుంటామని మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా మా చెరువులో మట్టి తీయనిచ్చేది లేదు అని అన్నారు. కాంట్రాక్టర్ కు అండగా అధికార పార్టీ బడా బాబులు అండగా ఉంటే మాకు ఏమైనా భయమ అంటూ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడా కాంట్రాక్టర్ కు అధికార పార్టీ నాయకులు అండదండలు ఉండడంతో పలు శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా కూడా పట్టించుకోవడం లేదు అంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



### పెండింగ్ లో ఉన్న 2019-21 సంబంధించిన

## 219 కోట్లను వెంటనే విడుదల చేయాలి

### సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 20 మేజర్ న్యూస్: ఆర్థిక శాఖలో పెండింగ్ లో ఉన్న 2019-21 సంబంధించిన 219 కోట్ల ను వెంటనే విడుదల చేయాలని, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ ను ఆదివారం హన్మకొండలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019-21 కి సంబంధించిన 30 వేల మంది గిరిజన నిరుద్యోగులు స్వయం ఉపాధి రుణాలు ఎస్టీ కార్పొరేషన్ ( ట్రైకార్) రుణాలు దరఖాస్తు చేసుకొని గ్రామ సభలో సెలెక్ట్ అయిన తర్వాత ఎంపీడీవో ఆఫీస్ మునిసిపాలిటీ నుంచి బ్యాంక్ లో లోన్ అకౌంట్ కూడా తీసుకొని ఐటీడీఏ ల నుంచి ప్రొసీడింగ్ కూడా వచ్చి రుణాలకు సంబంధించిన చెక్కులు కూడా మంజూరు చేసి కేవలం రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి బడ్జెట్ మంజూరు అయ్యే సమయంలో పెండింగులో పెట్టిన 219 కోట్లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తో ప్రత్యేకంగా మాట్లాడి వాటిని క్లియర్ చేయాలని సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందిస్తూ 2019-21 సబ్సిడీ రుణాలపై పెండింగ్ లో ఉన్న రుణాలను విడుదల చేసే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు

### మోతె కర్ణాకర్ రెడ్డి

గణపురం రూరల్ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య: రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాలతో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహా సభకు అధిక సంఖ్యలో పాల్గొనేలా కార్యకర్తలను సమాయత్తం చేస్తూ ఆదివారం గణపురం మండలం కొండాపూర్, వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.



## మాజీ జెడ్పీటీసీ మొగిలి కి చల్లా పరామర్శ



పరకాల రూరల్ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండల మాజీ జెడ్పిటిసి చిలువేరు మొగిలి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు పరకాలలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న మాజీ జెడ్పిటిసి సిలివేరు మొగిలి ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం ఉదయం పరామర్శించారు.ఈ సందర్భంగా మొగిలి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను మాజీ ఎమ్మెల్యే కోరారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

### బొట్ల రవిని పరామర్శించిన చల్లా



నడి కూడ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండలం ము స్త్యాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ భర్త బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బోట్ల రవి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ పరకాల ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొదడం జరుగుచున్నది. సమాచారం తెలుసుకున్న పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బోట్ల రవిని పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోట్ల రవి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరడం జరిగింది.ఆయన వెంట మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చందు పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి సీనియర్ నాయకుడు సురేందర్ రావు బిఆర్ఎస్ పరకాల పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారి నూతన పుష్ప అలంకరణ

### భవ్యశ్రీ ని ఆశీర్వదించిన వివిధ పార్టీ నాయకులు



వరంగల్ టౌన్ ,ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ సూర్య: నగరంలోని 14వ డివిజన్ ఎస్సార్ నగర్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు కేతిరి రాజశేఖర్ కూతురు భవ్య శ్రీ కి పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ లో నూతన ఫల పుష్పాలంకరణ కార్యక్రమం జరిగింది ఆశీర్వదించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్. మచ్చర్ల స్టాలిన్. సౌరం అభిలాష్. టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండ్రతి భాస్కర్. బిజెపి నాయకులు ముడుసు నరసింహ ఎండి సలీం. ఎన్టీఆర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపెల్లి యాదగిరి. బావడ్ల పెల్లి కిరణ్ కుమార్ వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ముందుకెళ్లాలి

### -ఇష్టానుసారంగావ్యవహరించొద్దు

### -ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు

మహబూబాబాద్ ప్రతి నిధి, ఏప్రిల్ 20, మేజర్ న్యూ స్ (సూర్య): సమన్వయంతోముందుకెళ్లాలని, ఇష్టానుసారంగావ్యవహరించొద్దని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమన్వయ లోపంతో బిఆర్ ఎస్ పార్టీ కి నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్సీ అన్నారు. మాజీ మంత్రి సత్య వతి రాథోడ్ పై విమర్శలు చేశారు. పార్టీ వైఫల్యాలకు ఐక్యత లోపం అన్నారు. పార్టీ నాయకులను సమన్వయం చేయమని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కు బాధ్యతలు ఇస్తే వారి సమన్వయ లోపం కనిపిస్తుందన్నారు. కలిసి పని చేయమని కేసిఆర్ ఆదేశిస్తే మాజీ మంత్రి ఈ రోజు వరకు ఫోన్ చేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ ఐక్యత తో పనిచేసి విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలి ఈ నెల 27 న ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ మహాసభను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని రవీందర్ రావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి. వాటిని అమలు చేయకుండా ప్రజలను కాలయాపన చేస్తోందని దుయ్యబట్టారు.ప్రజలు కెసిఆర్కి బ్రహ్మరథం పడుతున్నారని.



రజతోత్సవ సభకు ప్రజలు సుమారు 15 లక్షల మంది రానుండటంతో. వాహనాలు పార్కింగ్ స్థలాలను ఇప్పటికే ఏర్పాటయ్యాయి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాని, అధికారులు కానీ ఎటువంటి ఇబ్బందులకు గురిచేసినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈసభకు ఎంత పెద్ద నాయకులైనా పార్టీ ఆదేశానుసారం నడవాల్సిందేనని ఇష్టానుసారంగా వ్యవరించకూడదన్నారు. మన ఇంటి పార్టీ కాబట్టి ప్రజలతో కలిసి పండుగలాగా జరుపుకోవాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




రఘునాథ్ పల్లి, ఏప్రిల్ 20 ,మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా కేంద్రం యశ్వంతపూర్ లోని శ్రీ సత్యసాయి కన్వెన్షన్ హాల్లో జరిగిన రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం మాజీ సర్పంచ్ చింత స్వామి కుమార్తె వివాహా మహోత్సవానికి మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘ న్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

అనంతరం హంటర్ రోడ్డులోని నాని గార్డెన్స్ లో జరిగిన జాతీయ మాల మహానాడు ఉపాధ్యక్షులు మన్నే బాబు రావు కుమారుని వివాహా మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి కార్యక్రమం రద్దు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 20 మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఈనెల 21వ తేదీ సోమవారం(నేడు) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ దృష్ట్యా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. కావున జిల్లాకు చెందిన ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రకటనలో వెల్లడించారు.

### అకాల వర్షాల నేపథ్యంలో రైతులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో వచ్చే రెండు రోజులు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణం శాఖ సూచించిన మేరకు రైతులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచన ప్రకారం జిల్లాలో ఈరోజు రేపు అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నదని జిల్లాలోని రైతులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవరుతో కప్పి ఉంచి ధాన్యం రాశి చుట్టూ గాటు తీసి తడవకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్య వంతంగా ఉంటాం

### ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్

హనుమకొండ, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ సూర్య: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవం తంగా ఉంటామని ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్ అన్నారు. ఆదివారం ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు, బై భీమ్ , జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హరిత హోటల్లో యోగ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఏఐసిసి కార్యదర్శి, తెలం గాణ రాష్ట్ర ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్ , వరంగల్ ఎంపి కడియం కావ్య , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని





రాజేందర్ రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , ఉమ్మడి జిల్లా అదివాసి కాంగ్రెస్ బునియాడి కార్యకర్తలతో కలిసి హరిత హోటల్ నుండి హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో చీపుర్లు చేత బట్టి చెత్త చెదారాన్ని ఊడ్చారు. ఆ తరువాత పబ్లిక్ గార్డెన్ లో షటిల్ ఆడి సేద తీరారు. కార్యక్రమంలో కాంగ్రెసె పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకుర్తి గులాబీ సైనికులు చీమల దండులా కదలాలి..!



-ఈ నెల 27 న రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
-గులాబీ సైన్యాన్ని చూసి ఎమ్మెల్యేకు వణుకు పుట్టాలే
-పాలకుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది దయాకర్ రావే
-అత్త కోడళ్ళ అంతర్గత పోరుతో అభివృద్ధి శూన్యం
-డబ్బుతో కమర్షియల్ రాజకీయాలు చేస్తున్న ఇంచార్జీ ఝాన్సీరెడ్డి
-అనుభవం లేని ఎమ్మెల్యేతో పాలకుర్తి ఎడారి
-గొడవలు పక్కన పెట్టి సమిష్టిగా పార్టీ బలోపేతం కోసం పని చేయండి
-రజోతోత్సవ, జాబ్ మేళా సన్నాహక సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్

పాలకుర్తి ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాక్షస పాలనపై బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభకు గులాబీ సైనికులు చీమల దండై కదలి రావాలని పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. ఆదివారం పాలకుర్తి మండలంలోని విస్నూరు, చెన్నూరు, మంచుప్పుల గ్రామాలలో పార్టీ నాయకులతో రజతోత్సవం, జాబ్ మేళా సన్నాక సమావేశం నిర్వహించారు. బహిరంగ సభ, జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పాలకుర్తిని అభివృద్ధికి నోచుకోని పాలకుర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రపంచానికి చాటి చెప్పిన అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి దయాకర్ రావు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త కోడళ్ళ మధ్య ఆధిపత్యం కోసం జరుగుతున్న అంతర్గత పోరుతో పాలకుర్తి అభివృద్ధి నల్లేరు మీద నడకల శూన్యంగా మారిందని ఆరోపించారు. రాజకీయాలపై ఎలాంటి అవగాహన అనుభవం లేని ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ప్రజలు నమ్మి గెలిపిస్తే పాలకుర్తిని మళ్లీ ఎడారిగా మార్చిందని దుయ్య బట్టారు. ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చే పాలకుర్తి గులాబీ సైన్యాన్ని చూసి ఎమ్మెల్యే యశస్విని, ఇంచార్జీ ఝాన్సీరెడ్డిలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకు పుట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలో గొడవలు పక్కనపెట్టి సమిష్టిగా పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు. ఇంచార్జీ ఝాన్సీరెడ్డి డబ్బుతో కమర్షియల్ రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తే తమ సత్తా ఏంటో నిరూపిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజల్లో ఎప్పటికప్పుడు చర్చలు పెడుతూ ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓడిపోతానని తనకు ముందే తెలిసిన నమ్ముకున్న కార్యకర్తల కోసమే ఎర్రబెల్లి పోటీ చేశాడని తెలిపారు. ప్రజల మనిషిని ఓడించి ఇబ్బందులు పడుతున్నామని మళ్లీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా దయాకర్ రావు నే ఎమ్మెల్యేగా గెలిపిస్తామని పాలకుర్తి ప్రజలు చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు.పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. యువత ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీ ఫ్లోర్ నాయకుడు పుస్కూరి శ్రీనివాస రావు, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీలు పుస్కూరి కళింగరావు,మాటూరి యాకయ్య,మాజీ సర్పంచ్ నకీర్త యాకయ్య, బేజాది సురేష్, బానోత్ మహేందర్ నాయక్,కారుపోతుల వెంకటయ్య, దొంతమల్ల గణేష్,రాజ్ కమల్, కొల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి లో ఘనంగా చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలు



పాలకుర్తి ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య) ముందు చూపు కలిగిన నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం చంద్రబాబు జన్మదినం సందర్భంగా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రధాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పరిపాలనలో నూతన విధానాలు ప్రవేశపెట్టి నవ సమాజం కోసం అహర్నిశలు శ్రమిస్తూ 75 సంవత్సరాలు వయసు లో 25 వసంతాల యువకునిగా భావితరాల బాగుకోసం ఆలోచిస్తూ సంపద పెంచాలి,నిరుపే దలకు పంచాలనే నూతన విధానం ప్రవేశపెట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళ్లాల ని ఆలోచనతో ముందుకు దూసుకువెళ్తు తెలుగు జాతికి త్రేతాయుగం నాటి శ్రీరామ రాజ్యాన్ని స్థాపించడానికి ఎంతో ఓర్పుతో కృషి చేస్తున్న మన ప్రియతమా నాయకులు చంద్రబాబు అని మీ ఆశయం నెరవేరాలని మీకు మీ కుటుంబానికి సంపూర్ణ ఆయురారోగ్యాలతో , సకల సంపదలు ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఘణపురం ఎల్లయ్య,టి.యన్.యస్.ఎఫ్ వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి పసులాది ఉపేందర్,పాలకుర్తి మండల ఉపాధ్యక్షులు గుగులోత్ రమేష్,పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బిల్ కలెక్టర్ మృతి

నివాళులర్పించిన ఎంపీడీవో వీరేశం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 20(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా పనిచేస్తున్న మేడిపల్లి సునీల్ కుమార్ (51) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యానికి గురై వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించాడు. గత నాలుగు సంవత్సరాలుగా సునీల్ కుమార్ ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆయన మృతికి ఎంపీడీవో వీరేశం, మాజీ సర్పంచ్ మాడుగుల కొమరయ్య, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది నివాళులర్పించి, తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దహన సంస్కారాల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.30 వేలు అందజేశారు. సునీల్ కుమార్ స్వస్థలం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం కాగా, మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

# లేబర్ కోడ్ల రద్దు కోసం ఉద్యమాలు...




మేడే స్ఫూర్తిని కొనసాగించాలి
మే 1 నుంచి 20 వరకు కార్మిక క్యాంపియన్
సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి
సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా

పాలకుర్తి ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య) కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ ల రద్దు కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు.పాలకుర్తి కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కమిటీ సమావేశాలు ఆదివారం రెండవ రోజు కొనసాగాయి. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమేష్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, కార్మిక కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయానికి గురి చేసిందని తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు పని గంటల భారాన్ని పెంచుతూ, కనీస వేతనాలను తగ్గిస్తూ, సమ్మె చేసే హక్కును, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కులను తొలగించి చట్టాలను నిర్వీర్యం చేశారని ఆయన తెలిపారు. కార్మిక వర్గం శ్రమదోపిడికి గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారీ వర్గం కోట్లకు పడగలెత్తుతూ ప్రభుత్వాలను శాసిస్తూ కార్మికవర్గంపై తీవ్రమైన దాడిని కొనసాగిస్తుందని, ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. మేడే అందించిన స్ఫూర్తితో లేబర్ కోడుల రద్దుకై పోరు బాట సాగించాలని, మే 1 నుంచి 20న జరిగే సార్వత్రిక సమ్మె వరకు కార్మిక వర్గ క్యాంపియన్ చేయాలని రమేష్ రాజా కోరారు. సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం కిందిస్థాయిలో కార్మిక వర్గాన్ని మేల్కొల్పేలా కార్యాచరణను తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు రొయ్యల రాజు, అనంతోజు రజిత, అక్కెనపల్లి యాదగిరి, మారేపల్లి మల్లేష్, ఖాజా మోహినుద్దీన్, ఇందూరు రాజయ్య, వివిధ జిల్లాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేడు భూ భారతీ పై అవగాహన సదస్సు

పాలకుర్తి ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల పై ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతీ పై అవగాహన సదస్సు పాలకుర్తి రైతు వేదికలో నేడు ఉదయం 11 గంటలకి జరగనున్నదని పాలకుర్తి తహసిల్దార్ మోర నాగేశ్వర చారి తెలిపారు.కావున పాలకుర్తి మండలంలోని ప్రజలు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎల్కతుర్తి బహిరంగ సభ జనసముద్రం కావాలి బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు సురేందర్



భీమదేవరపల్లి, ఏప్రిల్ 20(మేజర్ న్యూస్ సూర్య):బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 27న ఎల్కతుర్తి లో తలపెట్టిన భారీ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరు కదలి రావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ముల్కనూర్ అమరవీరుల స్థూపం వద్ద బి ఆర్ ఎస్ రజతోత్సవ మహాసభ గోడపత్రికను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భీమదేవరపల్లి మండలం నుంచి మహాసభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఎల్కతుర్తి సభ జనసంద్రంగా మారాలన్నారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సభ ఏర్పాట్లు చురుకుగా కొనసాగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు వదిలిపెట్టేదే లేదని స్పష్టం చేశారు. మండల వ్యాప్తంగా బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభకు తరలివచ్చి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, అప్పని బిక్షపతి, దార్న శ్రీనివాస్, మాడుగుల అశోక్, మాడిశెట్టి కుమారస్వామి, కండె సుధాకర్, కొంద్ర రజనా చారి, ఎర్రోజు వినయ్, అంబాల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన చంద్రశేఖర్ కుటుంబానికి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి లక్ష రూపాయల చెక్ అందజేత.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఏప్రిల్ 20. బయ్యారం మండలం జీ కె పేట పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆదివారం పిఆర్ టియు ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి చేతులమీదుగా వారి కుటుంబ సభ్యులకు ఒక లక్ష రూపాయలు చెక్కును అందించారు.అనంతరం ఎమ్మెల్సీ గా గెలుపొంది మొట్ట మొదటి సారిగా మహబూబాబాద్ జిల్లాకు విచ్చేసిన పింగళి శ్రీపాల్ రెడ్డిని పిఆర్ టియు బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్,ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు గాయత్రి, హనుమ,ఇస్లావత్ శ్రీనివాస్,ఎలక్షన్ కోఆర్డినేటర్ రామారావు,రవి, శ్రీనివాస్,అజ్మీరా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ములుకనూరు సొసైటీ సభ్యుల పిల్లలకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ






భీమదేవరపల్లి, ఏప్రిల్ 20(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ప్రధాన కార్యాలయంలో ఆదివారం సంఘ సభ్యుల పిల్లలకు అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. సభ్యుల పిల్లలు ఎప్‌సెట్-2024 మొదటి సంవత్సర విద్యార్థిని, విద్యార్థులకు (మెడిసిన్, డెంటల్, ఫార్మా-డి %-% రూ.20,000, ఇంజినీరింగ్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చర్/హార్టికల్చర్/నర్సింగ్ రూ.15,000) 112 మందికి రూ.17,30,000 ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి వెల్లడించారు.ఈ ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని 2008 లో ప్రారంభించి 2024 వరకు 1355 విద్యార్థులకు ఇప్పటి వరకు రూ.1,22,53,500 లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సంఘం నిర్వహిస్తున్న కార్యకలాపాలను తెలిపే డాక్యుమెంటరీని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జీఎం రాం రెడ్డి, ఉపాధ్యక్షుడు కడారి ఆదాం, సంఘ కార్యవర్గ సభ్యులు కంకల భాగ్య, కూన కనకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, అంబాల రాములు, గజ్జి వీరయ్య, బేల కనకమ్మ, కంది రవిందర్ రెడ్డి, ఈర్ల మూగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం



## నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు జోగు గోపి, మల్లేష్, పసుల వెంకటేష్

పాలకుర్తి ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య)ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాబ్ మేళాను జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నియోజవర్గ సోషల్ మీడియా నాయకులు జోగు గోపి, గర్వందుల మల్లేష్, పసుల వెంకటేష్ లు తెలిపారు. ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో మెగా జాబ్ మేళా కు పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ జాబ్ మేళాకు పాలకుర్తికి 100 పైగా కంపెనీలు రానుండగా, 5 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు, కనీస వేతనం రూ 15000 వేలు ఉంటుందన్నారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ, డిప్లమో అర్హత గల 18 సంవత్సరాలు పైబడిన యువతి, యువకులు అర్హులని అన్నారు.మరిన్ని వివరాలకు 8978790201 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని అన్నారు.నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు.ఈ కార్యక్రమంలోసోషల్ మీడియా నాయకులు లాకావత్ వెంకట్, లాకావాత్ నాగరాజు, కౌడగాని సుధాకర్,,,జోగు కృష్ణ,బక్క నాగేష్,సంపత్ రెడ్డి, గ్యార సిద్దులు,మొహిలి,అఖిల్,సైదులు, పొడిశెట్టి సురేష్, చేరిపేల్లి యాకన్న,తదితరులు ఉన్నారు.

# అపూర్వక పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పాలకుర్తి ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య)అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో గల శివం గార్డెన్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. పాలకుర్తి ఉన్నత పాఠశాలలో 1990- 91 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు 35 సంవత్సరాల తర్వాత సమ్మేళనం నిర్వహించుకోవడం పట్ల పూర్వ విద్యార్థుల ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు 8 మంది విద్యార్థులు అకాల మరణం చెందగా వారి ఆత్మకు శాంతి కలగాలని పూర్వ విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుగులోతు దేవజి, రాపాక రఘు, పాము శ్రీనివాస్,ఎండి ఇమామ్, మామిండ్ల లక్ష్మణ్, మెరుగు సోమేశ్వర్, తాటి పెల్లి భద్రయ్య చారి, శ్రీనివాస్ రెడ్డి, కూరపాటి సుదర్శన్, చిలుకమారి సమ్మయ్య, రమేష్, బిల్దే రాజేశ్వరి, ఓరుగంటి ఉమా,స్వరూప మరియు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నాట్యంలో తొర్రూరు విద్యార్థిని ప్రతిభ గిన్నిస్ బుక్ లో చోటు

### చిన్నారిని అభినందించిన గ్రామస్తులు





పాలకుర్తి ఏప్రిల్ 20 మేజర్ న్యూస్(సూర్య)పాలకుర్తి మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన మడిపెల్లి వేణు, రజిత దంపతుల కుమార్తె మడిపల్లి తాన్యశ్రీ కూచిపూడి నాట్యంలో ప్రతిభను కనబరిచి గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించుకుంది. ఏడవ తరగతి చదువుతున్న తాన్యశ్రీ కూచిపూడి నాట్యంలో గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ తాన్యశ్రీని అభినందించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ స్వరూపిణి నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో 2025 గిన్నిస్ వరల్డ్ రికార్డు సక్సెస్ మీట్ కార్యక్రమంలో ఇటీవలే నిర్మల్ పట్టణ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తాన్యశ్రీ కూచిపూడి నాట్యంలో ప్రతిభను కనబరిచి, గిన్నిస్ బుక్ రికార్డు సాధించిందని తెలిపారు. 2023 డిసెంబరు 24న హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో గల జీఎంసీ బాలయోగి స్టేడియంలో భరత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి మహా బృందం నాట్యంలో పాల్గొన్న చిన్నారులకు గిన్నిస్ బుక్ లో చోటు లభించిందని తెలిపారు. కూచిపూడి నాట్యంలో పాల్గొన్న విద్యార్థినిలకు 18 నెలల తర్వాత సర్టిఫికెట్లు, మెడల్స్ రావడం ఆనందంగా ఉందన్నారు. కూచిపూడి నాట్యంలో తాన్యశ్రీ ప్రతిభను కనబరిచి వరల్డ్ బుక్ రికార్డు సాధించడం పట్ల తొర్రూరు మాజీ ఎంపీటీసీ మడిపల్లి కౌసల్య సోమయ్య, మాజీ సర్పంచ్ నాయిని మల్లారెడ్డి, గ్రామస్తులు మడిపల్లి దామోదర్ తదితరులు అభినందించారు.

### చేయూత అందించిన పిఆర్టియు



పెద్దవంగర, ఏప్రిల్ 20, (సూర్య న్యూస్)పెద్దవంగర మండలంలోని గంట్లకుంట గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు భిక్షపతి ఇటీవల మరణించగా వారి సతీమనికి ఆదివారం రోజున పిఆర్టీయు ఉపాధ్యాయ సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయల చెక్కును మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంక బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్, పెద్దవంగర మండల పిఆర్టీయు అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా, మండల అసోసియేట్ అధ్యక్షుడు విద్యాసాగర్, సభ్యులు తీగల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవ సభలను గ్రామ గ్రామాన జరపండి.

బయ్యారం, మేజర్ న్యూ సూర్య ఏప్రిల్ 20.భారతదేశంలో రివిజనిస్టు నయా రివిజనిస్టు విధానాలను తుత్తునియలు చేసి విప్లవ పందా ను ఆవిష్కరించుకున్న రోజు ఏప్రిల్ 22 దీర్ఘ కాలిక ప్రజాయుద్ధ పందా ద్వారా మాత్రమే భారతదేశ నవ సమాజావిముక్తికి మార్గమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ స్పూర్తితో ప్రజాయుద్ధ పందా మార్గంలో వేల కొలది విప్లవ యోధులు, వీరవనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. వారి ఆశయ సాధన కోసం ప్రజాయుద్ధ పందా మార్గంలో ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేశంలో ఆర్థిక. రాజకీయ. సామాజిక సాంఘికసాంస్కృతిక అసమానతలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. దేశంలో హిందుత్వ మతోన్మాదం పేరిట మరణ హోమం సృష్టిస్తు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపద ను కార్పొరేట్లకు. ఆదాన్ని. అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడంలో భాగంగానే ఏజెన్సీ ప్రాంతాల ప్రజలను గ్రామాలను ఖాళీ చేయిస్తూ అమాయక ఆదివాసీలను అన్యాయంగా చంపుతున్నారని అన్నారు. ఇలాంటి స్థితిలో దేశంలోని విప్లకారులందరూ ఐక్యంగా ప్రజాయుద్ధపంద



మార్గంలో ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాల్సిన ఆవశ్యకతను గుర్తించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ పోరాట స్పూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి ....



గోవిందు అరవింద్ పిలుపు..

పరకాల రూరల్ ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో 27వ తేదీన ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు ప్రజలంతా రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని గోవిందు అరవింద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రజతోత్సవ సభను గ్రాండ్గా, విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి వరకు ప్రజలంతా భారీ సంఖ్యలో హాజరయ్యేలా కదిలిరావాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది.సభ విజయానికి ప్రతి కార్యకర్త ముందుండాలని, ప్రజలతో నేరుగా మమేకమై వారికి సభ ప్రాముఖ్యతను వివరించాలని సూచనలు జారీ చేశారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సభ వేదికగా ప్రజలకు వివరించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని నేతలు తెలిపారు.గ్రామస్థాయి పంచాయతీ నుంచి మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థాయి వరకు అన్ని స్థానాల్లో ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగనున్నాయని, ప్రజల భాగస్వామ్యంతో రజతోత్సవ సభ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని గోవిందు అరవింద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## సమాధి గెలిచి పునరుత్థానుడైన గొప్ప దేవుడు యేసు క్రీస్తు




**-తొర్రూర్, దంతాలపల్లి లో ఘనంగా ఈస్టర్ వేడుకలు**

**- ముఖ్యఅతిథిగా దళిత రత్న అంబేద్కర్ వాది గుండాల నర్సయ్య**

**-మహబూబాద్ జిల్లా పాస్టర్ల సంఘం ఉపాధ్యక్షుడు జటంగి దేవిడ్**

తొర్రూర్,దంతాలపల్లి ఏప్రిల్20 (సూర్య న్యూస్) తొర్రూరు దంతాలపల్లి మండల కేంద్రం లో ఆదివారం పాస్టర్ దేవిడ్ ఆధ్వర్యంలో జేసిఎం చర్చిలో కేకును కట్ చేసి ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా దళితరత్న అంబేద్కర్ వాది గుండాల నరసయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మహబూబాద్ జిల్లా పాస్టర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జటంగి దేవిడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు చేసిన త్యాగాన్ని కొని ఆడారు ప్రజలు ఆయన మార్గంలో నడిచి మంచిని సమాజంలో పెంపొందించాలని తెలియజేశారు, అదేవిధంగా ఏసుక్రీస్తు ప్రభువు శుక్రవారంరోజు అనగా గుడ్ ఫ్రైడే రోజున సిలువపై మృతి చెంది సమాధి చేయబడి తిరిగి మూడవరోజు పునరుత్థానుడైనాడు ఈ సందర్భంగానే ఈస్టర్ పండుగ జరుపుకుంటున్నామని తెలియజేశారు ప్రజల పాప క్షమాపణ కోసం సిలువపై ప్రాణం త్యాగం చేసిన ఏసుక్రీస్తు ప్రభువు ప్రజలకు శాంతిని బోధిస్తూ పాపము నుండి విముక్తి లభించాలంటే మంచి



మార్గంలో నడవాలని ప్రబోధించాడని అన్నారు, ఈ ఈస్టర్ పండుగను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించుకుంటున్నారని తెలియజేశారు త్వరలోక్రీస్తు రాకడ ఉన్నందున ప్రజలంతా చెడు మార్గాన్ని వదిలి పాప మార్గాన్ని వదిలి మంచి మార్గంలోకి రావాలని కోరుకున్నారు, ఏసు క్రీస్తు ప్రభువు వారు కూడా ఆ రోజు ఈ మార్గంలోకి వచ్చిన వారిని తను పరలోక రాజ్యంలో ఉంచుతాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి గారు పాస్టర్ సైమన్ చార్లెస్ గారు మహేష్ మరియు నరుకుటి మహేష్ నరుకుటి దీపమ్మ మంగమ్మ ఎస్తేర్ అమ్మ పాస్టర్ అమ్మ గ్లోరీ గారు తదితరులు పాల్గొని క్రీస్తు ప్రభువు మరణాన్ని గెలిచిన దేవుడని నేటికీ అతని సమాధి ఖాళీగా ఉన్నది అని ధ్యానించడం జరిగింది

# పేద మధ్యతరగతి ముస్లింలకు వరం వక్ఫ్ సవరణ చట్టం.



కాజీపేట ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ (సూర్య) భారత పార్లమెంటులో ఇటీవల ఆమోదం పొందిన వస్తు సవరణ బిల్లు దేశంలో అనగారిన ముస్లింలకు మెరుగైన సేవలను అందించాలన్న లక్ష్యంతోనే కేంద్రంలోని బిజెపి సర్కార్ సవరణ చట్టం తీసుకు వచ్చిందని బిజెపి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి చాంద్ పాషా అన్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం పొంది చట్టంగా మారిన ఈ చట్టం వల్ల గతంలో చట్టాల్లో ఉన్న లోసుగులు తొలగిపోయినట్లు అయిందన్నారు. ఈ బిల్లును రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2024 ఆగస్టులో జాయింట్ పార్లమెంట్ కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అనేక సమావేశాలు నిర్వహించి సలహాలు సూచనలు స్వీకరించింది. మొత్తం 92 లక్షల ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకొని నివేదిక సమర్పణ అనంతరం పార్లమెంట్ సభ్యులు సమావేశం జరిగిన తర్వాత చట్టం సవరణ జరిగినందున ముస్లింలు వెనుకబడినతనానికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కారణం అని విమర్శించారు. 1995-2013 లో వక్ఫ్ చట్టంలో తీసుకువచ్చిన సవరణల వల్ల అపరిమిత అధికారాలకు లభించినా... అది ముస్లింలకు కాక కొంతమంది రాజకీయ నాయకులకు, మత పెద్దలకు లాభం కలిగించిందని చాంద్ పాషా ఆరోపించారు. అలాగే 2014 ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఆకర్షించేందుకు కాంగ్రెస్ పార్టీ చట్టాన్ని వక్రీకరించి ఉపయోగించుకుంది, అలాగే పక్ఫ్ బోర్డు ద్వారా సమాజానికి మతపరంగా రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందని వ క్ఫ్ చట్టంలో మార్పులు తీసుకువచ్చి జవాబు దారితనంగా ఉండేలా పాదరసంగా ఆస్తులు నిర్వహణ జరిగేలా మోడీ ప్రభుత్వం ఒక సవరణ చట్టాన్ని తీసుకువచ్చింది అని తెలిపారు. ఇది పూర్తిగా యుద్ధమైనది కాకుండా ముస్లింలను భయభ్రాంతులకు గురి చేసి రాజకీయం చేస్తూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అల్లరులు సృష్టిస్తున్నారు. అనేక ముస్లిం యువత ఆటో మెకానిక్ షెడ్లలో ఆటోనగర్లో పండ్ల వ్యాపారాలు చేస్తూ, సైకిల్ రిపేర్ షాప్ లలో రిపేర్ చేస్తూ, ఎంతోమంది పేదలు పక్ఫ్ చట్టం తెలియని ముస్లిం పేదలు ఉన్నారు. కరోనా సమయంలో ఎంతోమంది ముస్లిం నిరుపేదలు కరోనాకు మరణించినటువంటి పక్ఫ్ బోర్డు నుంచి ఏటువంటి సాయం కూడా రాలేదు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న ఉద్యోగ యోజన, ముద్ర యోజన, గరీబ్ కళ్యాణ అన్న యోజన మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి సంక్షేమ పథకాలు పేద ముస్లింలకు 40 శాతం వరకు ఉపయోగపడుతున్నాయి. ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని, వర్గాల ప్రజల అభివృద్ధి మేలు కోసం కృషి చేస్తున్నది నరేంద్ర మోడీ ప్రభుత్వం అని చాంద్ పాషా పేర్కొన్నారు.

# సేవాలాల్ స్ఫూర్తితో ముందుకుసాగాలి







**- కాంగ్రెస్ తోనే గిరిజనులకు రిజర్వేషన్లు**
**- డోర్నకల్ నియోజకవర్గంలో రూ.150కోట్ల అభివృద్ధి పనులు**
**- త్వరలోనే రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు**
**-కాంగ్రెస్ లోనే ఆర్థిక సమానత్వం**
**- ప్రభుత్వ విప్ డా. జాటోతు రాంచంద్రునాయక్**
**- కాంగ్రెస్ లోనే గిరిజనులకు ప్రాధాన్యత**
**ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
**- అసైన్డ్ ల్యాండ్ విక్రయించొద్దు :ఎంపీ బలరాం నాయక్**

మరిపెడ,ఏప్రిల్ 20,మేజర్ న్యూస్(సూర్య):నాటి నుంచి నేటి వరకు బంజారుల అభ్యున్నతికి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని,నాడు బంజారులకు భూములు ఇచ్చింది.. ఇండ్లు ఇచ్చింది..తండాలకు అప్రోచ్ రోడ్లు ఇచ్చింది నాటి ఇందిరమ్మ ప్రభుత్వమే అన్నారు.నేడు రేవంత్ రెడ్డి సర్కారులో బంజారులకు సముచిత ప్రాధాన్యత కల్పింస్తోందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.ఆదివారం సంత్ సేవాలాల్ కమిటీ,అధ్యక్షుడు గుగులోత్ రవినాయక్ మరిపెడ మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సేవాలాల్ భోగ్ భండారో కార్యక్రమానికి ఆయన మానుకోట ఎంపీ బలరాంనాయక్,ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిలతో కలిసి హాజరైయ్యారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ సేవాలాల్ దాదాపు 300ఏళ్ల క్రితమే పశువులకు మనుషులకు వైద్యం చేశేవారని,ఆ రోజుల్లో బంజారులు ఏ విధంగా జీవించాలి అన్న విలువలు నేర్పిన మహనీయుడు సేవాలాల్ అని కొనియాడారు.అహింసే మార్గంగా,మానవులతో పాటుగా జంతు జీవజాలంతో మమేకమైన జీవనం గడిపిన గోప్ప మహర్షి సేవాలాల్ అన్నారు.భోగ్ భండారో కార్యక్రమం కూడా 20పాటు జరుపుకోవాలని కనిపెట్టింది సేవాలాల్ అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంలో బంజారులకు న్యాయం..**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైయ్యాకా బంజారుల పండుగలైన తీజ్,సీత్లా,భోగ్ బండారో పండుగలకు ఐచ్చిక సెలవు అడిగిన వెంటనే మంజూరు చేయటం జరిగిందన్నారు.దేశ వ్యాప్తంగా 15కోట్ల మంది బంజారులు ఉన్నారని,వారికి ఉపాధి,ఉద్యోగ అవకాశాలు మెరుగు పడటం కోసం 8వ షెడ్యూల్ లో చేర్చాలని కోరగా వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పోస్టుల్లో గత పాలనలో కేవలం రావులు మాత్రమే ఉండే వారని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో బంజారులకు ప్రధాన పోస్టుల్లో లంబాడీ బిడ్డలున్నారు.బీజేపీ, బీఆర్ఎస్ లు దేశంలో రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తే కాంగ్రెస్ మాత్రం నవ సమాజాన్ని నిర్మిస్తోందన్నారు...మోడీ చేస్తున్న అన్యాయాన్ని, కేసీఆర్ చేసిన మోసాన్ని ప్రజలు మరవద్దని,దేవుడి సెంటిమెంటుతో బీజేపీ, తెలంగాణ సెంటిమెంటుతో కేసీఆర్ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు.మరో వైపు రాష్ట్రంలో గత బీఆర్ఎస్ పాలకులు 9ఏళ్లలో ఒక్క రైతు బంధు మాత్రమే ఇచ్చి రూ.8లక్షల కోట్లు అప్పులు చేసి ప్రభుత్వ ఆస్తులన్ని తాకట్టు పెట్టి ఈ ప్రభుత్వానికి అప్పుపుట్టకుండా చేసి దివాళ తీసేలా చేసిందన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో శంకుస్థాపనలు అన్ని ఎన్నికల స్టంటే అని,ఏ ఒక్క పనికి కూడా మంజూరు,జీవో లేకుండానే ప్రచారా ఆర్భాటాలు చేశారన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు రూ.26కోట్లతో మరిపెడ మునిసిపాలిటీ కేంద్రంలో 100పడకల ఆస్పత్రి మంజూరు చేయించి, ఫైనాన్స్ క్లీయరెన్స్ తీసుకురావటం జరిగిందన్నారు.మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి కృషితో మరిపెడ మండలంలో మున్సిపల్ కోర్టు మంజూరుకు అనుమతి లభించినట్లు తెలిపారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో 2026 డీలిమిటేషన్ జరిగే లోపు మరిపెడ రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసేందుకు,అదే విధంగా భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి సబ్ రిజిస్టార్ కార్యాలయం ఏర్పాటుకు కూడా పరిశీలనలు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ధరలు పెంచకుండా గత పాలకుల అప్పుల అసలు వడ్డీ చెల్లిస్తూ ఉచిత బస్సు, సబ్సీడి సిలిండర్,సన్నాలకు బోనస్,రుణ మాఫీ,200 యూనిట్ల ఉచిత కరెంటు అందించటం జరుగుతోందన్నారు.వచ్చిన ఆదాయం నుంచే పెండింగ్ బిల్లులు కూడా చెల్లిస్తూ అన్ని వర్గాలకు అనతి కాలంలోనే కాంగ్రెస్ పాలన సాగిస్తోందన్నారు. అనంతరం మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ అసైన్ మెండ్ ల్యాండ్ అమ్ముకోకూడదని, రానున్న రోజుల్లో అసైన్ మెంట్ ల్యాండ్ ఏంజరుగుతుందో త్వరలో ప్రభుత్వం వెల్లడిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి,మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు,జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,బండి శ్రీను, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీను, జిల్లా యువనాయకులు నూకల అభినవ్ రెడ్డి, మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మండల నాయకులు కోట వెంకట్ రెడ్డి,బోర గంగయ్య, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష,విసారపు శ్రీపాల్ రెడ్డి,నాయకులు అఫ్జల్,గడ్డం వెంకట్‌రెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు బోడ రవి,భూక్య కృష్ణ,నరేష్,వాంకుడోతు రవి, మహేష్,గుగులోత్ పాప, బానోతు కర్ణ,భౌవ్ సింగ్, గుగులోతు రాజేష్,యువ నాయకులు కుడితి నర్సింహా రెడ్డి,రామసహాయం రఘునందన్ రెడ్డి,నవీన్, సాయి ముదిరాజ్,ఆయా మండలాల అధ్యక్షులు అంబటి వీరభద్రం,జినక రమేష్,మారబోయిన వెంకటేష్వర్లు,భట్టునాయక్, ధరంసోత్ జగదీష్ నాయక్, గునిగంటి కమలాకర్,మరిపెడ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు నరేష్,కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు సురేష్,డీఎం హెచ్ వో రవి రాథోడ్,నోడల్ ఆఫీసర్ వెంకటేష్వర్లు,డీడీ దేసిరాం నాయక్,తహసీల్దార్ సైదులు,ఏవో వీరాసింగ్, ఏడీఈ,ఏఈ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురులో గ్రంధాలయ నిర్మాణం చేపట్టాలి

**సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు అశోక్**

**రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కు వినతి పత్రం**




నెల్లికుదురుఏప్రిల్ 20మేజర్ న్యూస్ (సూర్య)నెల్లికుదురు మండల కేంద్రంలో గ్రంథాలయం శిథిలావస్థలో ఉందని, నూతన గ్రంథాలయాన్ని నిర్మించి అప్ గ్రేడ్ చేయాలని సీనియర్ జర్నలిస్ట్,డి ఎం జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ కోరారు.ఆదివారం హనుమకొండ హరిత కావేరి హెూటల్లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. నెల్లికుదురు మండల కేంద్రంలో దశాబ్దాల కాలంగా శాఖ గ్రంథాలయం శిథిలావస్థలో ఉన్న పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు.రాను రాను పాఠకుల సంఖ్య తగ్గిందన్నారు వర్షాకాలం వస్తే పరిస్థితి అత్యంత దారుణమని,దేశ గతిని మార్చే పుస్తకాలు తడిసి ముద్ద అవుతున్నాయని, తక్షణమే గ్రంథాలయాన్ని నిర్మించి అప్ గ్రేడ్ చేయాలని కోరారు. చారిత్రాత్మక ప్రాంతంలో గ్రంథాలయాన్ని నిర్మాణం చేపట్టాలని కోరగా సానుకూలంగా స్పందించిన చైర్మన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి ఘన సన్మానం..





కేసముద్రం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం పట్టణ కేంద్రం లో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయటంతో పాటు 17 మంది స్టాఫ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం పట్ల, అంబేద్కర్ భవనానికి రూ.1.50 లక్షలు,ముస్లింలకు షాదీ ఖానాకు రూ.80 లక్షలతో పాటు మండలములో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంలో అర్పణపెల్లి గ్రామంనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందరరెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి లను అర్పణ పెల్లిలో మండల కాంగ్రెస్ నాయకులందరూ శాలువాలతో ఘనంగా సన్మానించి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కేసముద్రం మండలంలో అనేక అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సహాయ సహకారాలతో చేస్తున్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ,ఎంపీ బలరాం నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కేసముద్రం మండలం గత 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోక వెనుకబడ్డ పరిస్థితి నుండి కేసముద్రం మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,టీపీసీసీ గుగులోతు దస్రూ నాయక్, సీనియర్ నాయకులు బండారు దయాకర్, ట్రాన్స్ పోర్ట్ ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, మహ్మద్ అయూబ్ ఖాన్, పోలేపాక నాగరాజు, దామెరకొండ ప్రవీణ్, మండల నాయకులు పాల్గొన్నారు.

# వరికల్లాల్లోనే ధాన్యాన్ని శుభ్రంచేసికొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి





**ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్**

**కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన**

**ఎమ్మెల్యే మురళి నాయక్**

నెల్లికుదురు ఏప్రిల్ 20 మేజర్ న్యూస్(సూర్య) రైతులు వరికళ్ళాల్లోనే ధాన్యాన్ని శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు.ఆదివారం మండలంలోని శ్రీరామగిరిపిఎసిఎస్ ,ఎర్రబెల్లిగూడెం,మేషరాజుపల్లి పిఎసిఎస్ ధాన్యంకొనుగోలు కేంద్రాలనుఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం శుభ్రపరచి 17 శాతం కంటే తక్కువ తేమశాతం ఉన్నధాన్యాన్ని కనుగోల కేంద్రానికి తీసుకు వచ్చినట్లయితే ఒకటి రెండు రోజులలో కాంటజరిగి ధాన్యం మిల్లుకు తరలించడం జరుగుతుందని అన్నారు.సన్నవడ్లు పండించిన వారికి 500 రూపాయల బోనస్ తప్పకుండా అకౌంట్లో పడుతుందని అన్నారు.వచ్చే ఏడాదిలోపు ఎర్రబెల్లి గూడెంలో ఐకేపి సెంటర్ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. దళారులను మోసపోవద్దని,రైతులకు గిట్టుబాటు ధర అందేలా కాంగ్రెస్ ప్రభుత్వంఅన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు గుండా వెంకన్న,దేవేందర్ రావు, సీఈవోలుకత్తుల వెంకన్న,పులి సుభాష్,డైరెక్టర్లు బెల్లి నరసయ్య,సమ్మయ్య, కొయ్యాడి వెంకన్న, కోటగిరి రమేష్,గడ్డం కిరణ్, వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, ఆకుతోట సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్,నాయకులు వెన్నంక్రాంతి రెడ్డి, మాజీసర్పంచ్లు డోనికేన జ్యోతి శ్రీనివాస్, బొమ్మెర అశోక్ గౌడ్,బండారిమల్లయ్య,భూముల శ్రీను,

# కేసముద్రం మండలంపై సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ..



**ఊహకందని విధంగా అభివృద్ధికి కృషి చేస్తున్న వేం...**

**కేసముద్రం పట్టణంలో ఫైర్ స్టేషన్ మంజూరీ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ...**

**నెరవేరిన కేసముద్రం మండల ప్రజల చిరకాల వాంఛ...**

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు...**

కేసముద్రం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ఇప్పటికే కేసముద్రం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంతో పాటు కేసముద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, 50 పడకల ఆసుపత్రి, సుమారు 50 కోట్ల రూపాయలతో రోడ్ల విస్తరణ,132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్, రెండు 33 కెవి సబ్ స్టేషన్లు మంజూరు చేయించి కేసముద్రం పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. కేసముద్రం మండలంలోని అర్పణ పల్లి గ్రామానికి చెందిన వేం నరేందర్ రెడ్డి సీఎం సలహాదారులుగా కీలక బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కేసముద్రం పట్టణ,మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. పారిశ్రామికంగా పేరుగాంచిన కేసముద్రంలో ఫైర్ స్టేషన్ లేకపోవడం వల్ల గతంలో పలుమార్లు అగ్ని ప్రమాదాల సంభవించినప్పుడు కోట్ల రూపాయల నష్టం వాటిల్లిన సంఘటనలు అనేకం ఉన్నాయి.ఈ క్రమంలో సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కేసముద్రం పట్టణంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి ఫైర్ స్టేషన్ మంజూరి కొరకు కృషి చేయగా రాష్ట్ర ప్రభుత్వం కేసముద్రం పట్టణానికి ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా ప్రజలు,వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**కేసముద్రం మండలం పై వరాలజల్లు కురిపిస్తున్న సీఎం సలహాదారులు వేం...**

సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కృషితో పౌర సదుపాయాలు, అభివృద్ధి పనులకు రూ.7 కోట్ల 56 లక్షలు మంజూరీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం..సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కృషితో ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి (ఎస్ డీ ఎఫ్) మండలంలో పౌర సదుపాయాలైన ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు రూ.1 కోటి 50 లక్షలు, ముస్లీం సోదరుల షాది ఖానా నిర్మాణానికి రూ.80 లక్షలు, స్మశాన వాటిక నిర్మాణానికి రూ.90 లక్షలు,అభివృద్ధి పనుల నిమిత్తం మండలంలోని కల్వల జడ్పీ హైస్కూల్ లో అదనపు సౌకర్యాలకు రూ.36 లక్షలు, కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ లో అదనపు సౌకర్యాలకు రూ.కోటి, అర్పణపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం నిర్మాణ పనులకు రూ.2 కోట్లు, అర్పణపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రూ. కోటి నిధులు మొత్తం రూ.7 కోట్ల 56 లక్షలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా కేసముద్రం మున్సిపాలిటీ తోపాటు మండలం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ప్రజల హృదయాలలో కొలువై ఉంటున్నాడు. కాగా కేసముద్రం మండల అభివృద్ధిపై సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేత..



కేసముద్రం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం పట్టణం లో పద్మశాలి సంఘ భవన నిర్మాణం కోసం సంఘం ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని అర్వనపల్లి గ్రామంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేం సానుకూలం గా స్పందించి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కేసముద్రం మండల మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కోశాధికారి బొద్దుల సురేందర్, గుల్లేపెల్లి రాజేష్, రుద్ర శ్రీకాంత్ ,రాపాక కుమారస్వామి,ఆమంచి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూభారతి అవగాహన సదస్సు. తహసిల్దార్ రమాదేవి

కొత్త గూడ, ఏప్రిల్ 20, (మేజర్ న్యూస్ (సూర్య)భూ భారతి అవగాహన సదస్సు నేడు ఉదయం.9:30 గం.లకు రైతు వేదిక కొత్తగూడ నందు జరుగు తుందని తహసీల్దార్ రమాదేవి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరవుతారని తెలిపారు. కావున భూభారతి అవగాహన సదస్సులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని భూ భారతి కొత్త చట్టం గురించి వేదిక పైన అధికార్లు పూర్తి గా వివరించి చెప్పడం జరుగుతుందని తెలిపారు.రైతులు కూడా వారి సందేహాలు అడగటానికి ఈ వేదిక ద్వారా అడగ వచ్చని, మండలం లోని రైతులు అధిక సంఖ్యలో రావాలని తహసిల్దార్ రమాదేవి కోరారు.

## సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన డిగ్రీ గెస్ట్ లెక్చరర్ జేఏసీ..



కేసముద్రం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్ ల సమస్యలు తీర్చాలని జేఏసీ రాష్ట్ర నాయకులు ఆదివారం ప్రభుత్వ ముఖ్య సలహాదారులు నరేందర్ రెడ్డి స్వగృహం లో కలిసి వినతిపత్రం అందచేశారు. డిగ్రీ లెక్చరర్ లను వచ్చే విద్యాసంవత్సరం కొనసాగిస్తూ కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీని అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలొ రాష్ట్ర నాయకులు బుచ్చిపాల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, లెంకల సంతోష్ రెడ్డి, వీరన్న, ఉపేందర్, నాగరాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లి అమరవీరులకు ఘన నివాళులు



కొత్త గూడ, ఏప్రిల్ 20 (మేజర్ న్యూస్ (సూర్య) ఆదివాసీ ప్రజా సంఘాలు మరియు ఉద్యోగ సంఘా ల ఆధ్వర్యంలో ఆదివారం రోజున మండల కేంద్రం లో ఆది వాసీ అమర వీరులకు నివాళులు అర్పించడం,జరిగింది,ఇంద్రవెల్లి లో 44 సంవత్సరాల క్రితం భూమి కోసం తాము నివసిస్తు న్నటువంటి అడవి పై హక్కు కోసం పోరాటం చేసి అమరులైనటువంటి ఆదివాసి యోధులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వాసం వీరస్వామి,చుంచ సారయ్య,సిద్ధబోయిన,భిక్షం, జెజ్జరి శివకృష్ణ, దనసరి ముత్తయ్య ,మద్దెల సారయ్య ,పూనమ్ లక్ష్మీనరసు, చింతా పాపయ్య, సిద్ధబోయిన కిషోర్ మరియు మంకిడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృత్యుంజయుడు యేసుక్రీస్తు..



## విట్నేస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు..

కేసముద్రం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్లో గల విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఈస్టర్ వేడుకలు జరిగాయని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు అపోస్తలుడు పిల్లి కుమారస్వామి తెలిపారు.

చరిత్రలో ఒకానొక శుభ శుక్రవారం రోజున మానవుల పాపముల పరిహారము కొరకు రక్తము చిందించి మరణించి సమాధి చేయబడిన యేసుక్రీస్తు తిరిగి మృత్యుంజయుడుగా ఆదివారం రోజున లేచిన సందర్భాన్ని క్రైస్తవులు ఈస్టర్ పండగగా జరుపుకుంటారని తెలియజేశారు.ఈ ప్రపంచం అంతటిలో ఏసుక్రీస్తు సమాధి మాత్రమే నేటికీ ఖాళీ సమాధిగా ఉన్నదని అందునుబట్టి ఆయనలో ఏ పాపము లేదని అందుకొరకే ఆయన మరణించి తిరిగి లేచాడని తనయందు విశ్వాసముంచిన వారిని కూడా తిరిగి లేపుతాడని క్రైస్తవులు విశ్వసిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉదయమే భక్తులందరూ కూడి వచ్చి ఏసుక్రీస్తు వారికి జయ గీతాలు ఆలపించి ఆయనను మహిమ పరిచారు.ఈ కార్యక్రమంలో పిల్లి సరిత, మహిత, భరత్ భూషణ్, డోలి రాములు, కర్ర నరసింహారెడ్డి, పూస అంజయ్య, యాకాంబరం, దాసరి ప్రశాంత్ ఏకాంబరం, పూస కిరణ్, వరిపెల్లి కృపాకర్, చేతి సంతోష్, స్వాతి, చేతి సౌజన్య, పెరుమాండ్ల మేఘన,అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

సంగెం, ఏప్రిల్ 20 (మేజర్ న్యూస్ సూర్య ): రైతు లేనిదే రాజ్యం లేదని రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు సంగెం మండల కేంద్రంలోని షాపూర్, సోమ్లా తండా గ్రామాల్లో ఎఫ్ ఎస్ సి ఎస్ కాపుల కనపర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తో పాటు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు





చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు గర్వంగా బ్రతికేలా కృషి చేస్తున్నదని అన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పండించిన పంటలు ప్రపంచ మార్కెట్ లో పోటీ పడి అమ్ముకొనేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు ఆధునిక వ్యవసాయంపై శిక్షణ ఇచ్చే బాధ్యతలు రైతు సహకార సంఘాలకు ఇస్తున్నదని అన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఏ గ్రేడ్కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామాల రైతులు ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్20,మేజర్ (సూర్య):తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని టీడీపీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నాయకుడు భైరపాక ప్రభాకర్ ఫాతిమా నగర్ లోని హౌస్ ఆఫ్ జాయ్ అనాధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత,ఐటి, సైబరాబాద్ సృష్టికర్త, తెలుగుజాతి వైభవాన్ని విశ్వ వ్యాప్తి చేసిన గ్లోబల్ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడన్నారు. సంక్షేమనే ఆయుధంతో సంక్షోభానికి వెన్నులో వణుకు పుట్టించే దార్శానికుడు,రెండు తెలుగు రాష్ట్ర లా ప్రజలను సమాన దృష్టితో చూస్తూ ఎల్లప్పుడూ విద్యా,ఉద్యోగం, వైద్య, ఆర్థిక, రాజకీయ రంగాలలో రాణించాలని తప్పించే నాయకుడని పేర్కొన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో ,ఎన్నెన్నో జరుపుకోవాలని ఆయనకు దేవుడు ఆయురారోగ్యాలు ఇచ్చి కాపాడాలని ప్రజలకు ఎక్కువగా సేవ చేసే అవకాశాన్ని ఆ భగవంతుడు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌస్ ఆఫ్ జాయ్ బ్రదర్స్, సిహెచ్. సురేష్, ఎం.శ్రీనివాస్, మౌనిక, రమేష్ , వెంకటేష్ ,రవి, తదితరులు పాల్గొన్నారు.



# మానుకోట జిల్లాలో తహసీల్దారులకు స్థానచలనం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ సూర్య: మహబూబాబాద్ జిల్లాలో 8 మండలాల్లో పనిచేస్తున్న తహసిల్దారులకు స్థానచలనం కలిగిస్తూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. గార్ల తహసిల్దారుగా శారద, సీరోల్ తహసి ల్దారుగా నారాయణమూర్తి, దంతాలపల్లి తహసి ల్దారుగా సునీల్ కుమార్, గూడూరు తహసిల్దారుగా చంద్రశేఖర రావు, ఇనుగుర్తి తహసీల్దారుగా రవీందర్, కురవి తహసిల్దార్ గా శ్వేత నూతన తహసీల్దారులుగా నియమితులయ్యారు. కేసముద్రం తహసిల్దార్ దామోదర్ ను జిల్లా కలెక్టరేట్ కు బదిలీ చేసి, ఆయన స్థానంలో ఉప తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఎర్రయ్యను తహసిల్దార్ గా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు.



## ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ ను మార్యదపూర్వకంగా కలిసిన నాయిని

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 20 ,మేజర్ న్యూస్ సూర్య: జై బాపు జై భీం జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమాల్లో పాల్గొనడం కోసం హన్మకొండకు వచ్చిన మాజీ ఎం.పి, ఏఐసిసి కార్యదర్శి , తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి విశ్వనాథన్ పెరుమాళ్ ను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు ఈ.వి. శ్రీనివాస్ రావులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి వరంగల్ పశ్చిమ లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, తాజా రాజకీయ స్థితిగతులపై చర్చించారు.

## నేడు నీటి సరఫరా బంద్

### దేశాయిపేట లేబర్ అడ్డా వద్ద కొనసాగుతున లీకేజీ మరమ్మత్తు పనులు

వరంగల్ టౌన్, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ దేశాయిపేట లేబర్ అడ్డా ప్రాంతం లో ఏర్పడ్డ లీకేజీని అరికట్టుటకు మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున నేడు (సోమవారం) వరంగల్లోని కాశిబుగ్గ, చార్ బౌలి మండిబజార్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా జరగదని కావున అట్టి ప్రాంత వాసులు గమనించి సహకరించాలని బల్దియా ఈ ఈ శ్రీరామోజు శ్రీనివాస్ నేడోక ప్రకటనలో కోరారు.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

### పాల్గొన్న నేతలు, వార్డు ప్రజలు



పరకాల, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో జరిగిన అగ్నిమాపక వారోత్సవం లో భాగంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫైర్ ఆక్సిడెంట్ జరిగినప్పుడు ఏవిధంగా వ్యవహరించాలి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏఎంసి మాజీ చైర్మన్ బండి సారంగపాణి , పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, వార్డు ప్రజలు పాల్గొనారు.



# ఘనంగా ఈస్టర్ వేడుకలు

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్20,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు ప్రభు కల్వరి సిలువలో మరణించిన గుడ్ ఫ్రైడే, సమాధినుంచి మృత్యుంజయునిగా తిరిగి లేచినటువంటి ఈస్టర్ పండగల సందర్భంగా ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వలోకానికి వెళ్లి సర్వసృష్టికి తన యొక్క సువార్త ప్రకటించుమని ఏసుక్రీస్తు ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ ప్రకారంగా ఆరాధన టీవీ సౌజన్యంతో స్థానిక రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని దైవ సేవకులు, విశ్వాసులు, చిన్నపిల్లలు, యువకులు అదే విధంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల దైవ సేవకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రభువైన ఏసుక్రీస్తు ఈ లోకానికి అందించినటువంటి ప్రేమ సువార్త ఆయన ఈ లోక మానవాళి కోసం ఆయన ప్రాణం ఫణంగా పెట్టడాన్ని బట్టి సర్వలోక మానవాళికి రక్షణ అందించడం జరిగిందన్నారు. మనుషులందరూ ప్రేమతో సౌభ్రాతృత్వంతో శాంతి సమాధానాలతో కలిసి ఉండాలని మతాలకతీతంగా, కులాలకు అతీతంగా మనుషులుగా ఒకరినొకరు గౌరవించుకుంటూ శాశ్వతంగా జీవించాలని ఏసుక్రీస్తు ప్రబోధనలను పాటలు పాడుతూ నినాదాలు చేస్తూ ఈ ర్యాలీని నిర్వహించడం జరిగింది .ఈ ర్యాలీలో స్టేషన్ ఘనపూర్ పాస్టర్ల సంఘం



అధ్యక్షుడు దేవవరం,ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్,కోశాధికారి కే ఫిలిప్, జాన్ బన్నీ, బాలస్వామి ,కుమార్ ,టెక్నా,తిమోతి,మోషే, జాషువా మోజస్,రమేష్ జోయల్, థామస్,జాన్, యోహాన్ చార్లెస్, సేవక్, వివిధ గ్రామాల దైవ సేవకులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన జనగామ జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలు

స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్20,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీవాణి గురుకులంలో ఆదివారం జరిగినటువంటి. జిల్లా స్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్ బాల బాలికల ఎంపికలలో బాలికలు 25 మంది, బాలురు 40 మంది పాల్గొనడం జరిగింది.ఇందులో సెలక్షన్ ఐన క్రీడాకారులు ఈనెల 25 నుండి 27 వరకు నారాయణపేట జిల్లా మక్తల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని షూటింగ్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జనగామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇనుగాల యుగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దేవ్ సింగ్, రాజిరెడ్డి, సాంబన్న, జిల్లా సహాయ కార్యదర్శులు కె. అశోక్,సాంబరాజు, అజయ్, ప్రోత్సహదాతలు ఎల్లారెడ్డి, నరేష్,పీడి రాజేందర్,పీఈటీలు చందర్, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## తనను తాను ఈ ప్రపంచానికి నవ్వుల నటుడిగా పరిచయం చేసుకున్న ఘనత చార్లిన్ చాప్లిన్ ది

### మాజీ ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్స్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో రోజా ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన చార్లీ చాప్లిన్ 136 వ జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ , హన్మకొండ జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతులేని కష్టాలు , తినడానికి తిండి కూడా లేనంత పేదరికం ఉన్నా , తనను తాను ఈ ప్రపంచానికి నవ్వుల నటుడిగా పరిచయం చేసుకున్న ఘనత చార్లీ చాప్లిన్ ది అన్నారు. మాటల్లేని చిత్రాల్లో తన హావభావాలతోనే నవరసాలను పండించి వీక్షకులకు ఆనందామృతాన్ని పంచాడని, ఆనందం అనుభవించేందుకు మనసు భాష వస్తే చాలని నిరూపించి ఈ ప్రపంచానికి నవ్వుల రాజుగా చెరిగిపోని జ్ఞాపకమయ్యాడని అన్నారు.తాను మరణించి దాదాపు 50 ఏళ్లు అయినా నవ్వుల రారాజుగా



పేరొందాడని అటువంటి చార్లీ చాప్లిన్ జయంతి ని వరంగల్ కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న రోజా క్రియేషన్స్ సంస్థ నిర్వాహకుడు శ్యామ్ ను అభినందించారు. అనంతరం కార్యక్రమం లో తమ నృత్య ప్రదర్శనలతో అలరించిన చిన్నారులను సన్మానించారు.



